VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628194, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 98, పేజీలు - 08
శనివారం, సెప్టెంబర్ 13, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# దేశం మొత్తం తెలంగాణ వైపు చూడాలి

## - గోదావరి పుష్కరాలపై సీఎం రేవంత్ సమీక్ష

- 'దక్షిణ కుంభమేళా'గా అభివర్ణిస్తూ కేంద్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రతిపాదన
- తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని సీఎం ఆదేశం
- బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- కుంభమేళా నిర్వహణలో అనుభవమున్న కన్సల్టెంట్ల సేవలు తీసుకోవాలని నిర్ణయం
- పర్యాటక, నీటిపారుదల, దేవాదాయ శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని స్పష్టం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం రోజున కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గోదావరి పుష్కరాల సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు సరిపడ వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీరం వెంట దాదాపు 74 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం

2లో..

## దేశవ్యాప్తంగా
# బాణసంచాపై నిషేధం

### - పండగల వేళ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- బాణసంచాపై నిషేధం ఢిల్లీలోనే ఎందుకు.?
- మిగతా ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు లేదా?
- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో ఇప్పుడు పండగ సీజన్ మొదలు కానుంది. దసరా, దీపావళి వంటి దేశవ్యాప్త పండగలకు రంగం సిద్ధమైంది. అయితే ఏటా చలికాలంలో దేశవ్యాప్తంగా పలు నగరాలు కాలుష్య

2లో..

# ఓట్ల చోరీ కాదు.. ఎమ్మెల్యే చోరీ

### - రాహుల్ గాంధీకి కేటీఆర్ కౌంటర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా దీనిపై తుది నిర్ణయం స్పీకర్‌కే అప్పగించింది. ఇప్పుడు స్పీకర్ ఏం నిర్ణయం తీసుకుంటారు అనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. అయితే రాజకీయంగా మాత్రం ఎమ్మెల్యేల పార్టీ మార్పు వ్యవహారం అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ వాదిస్తుండగా గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుంది కదా అంటూ హస్తం పార్టీ ఎదురుదాడి చేస్తోంది. ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎక్స్‌లో ఒక ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి ఫొటోలను ఆ ట్వీట్‌లో కేటీఆర్ షేర్ చేశారు. ఈ ఫొటోల్లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వాళ్లను రాహుల్ గాంధీ గుర్తు పడతారా అని ప్రశ్నించారు. వారు ఢిల్లీలో కూడా రాహుల్ గాంధీని కలిశారని పేర్కొన్నారు.
ఫిరాయించిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారలేదని చెబుతున్నారని అయితే వారు వేసుకున్నది కాంగ్రెస్ పార్టీ కండువా కాదా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ అంగీకరిస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ఎమ్మెల్యేల చోరీ కాదా ఓట్ చోరీ కంటే ఇది చిన్న విషయమా అంటూ రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

2లో..

## సుస్థిరతకు, నాయకత్వానికి
# మారు పేరు భారతదేశమే

### - వే2న్యూస్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- 2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం
- ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 10 లక్షలు దాటించడమే టార్గెట్
- సూపర్ సిక్స్‌తో సంక్షేమం, ప్రణాళికలతో అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047 అమలు చేస్తుంటే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ సిద్ధం చేసి అమలు

2లో..

## మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్

### - అమరావతికి మద్దతుగా మారుతున్న స్వరం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** మూడు రాజధానుల పేరుతో చేసిన రాజకీయం ఘోరమైన ఓటమిని తెచ్చిపెట్టడంతో వైసీపీ పునరాలోచనలో పడింది. ఓ వైపు అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతూండటం, నిధుల కొరత లేకపోవడంతో మరో మూడేళ్లలో అమరావతి పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానమైన ప్రభుత్వ భవనాలన్నీ పూర్తవుతాయి. మౌలిక సదుపాయాలు ఏర్పడతాయి. అదే సమయంలో పెద్ద ఎత్తున ప్రైవేటు పెట్టుబడులును తెచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. క్వాంటమ్ వ్యాలీ, యూనివర్శిటీలు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
YSR CONGRESS PARTY

2లో..

# మేము పార్టీ మారలేదు

### - స్పీకర్‌కు ఫిరాయింపు ఎమ్మెల్యేల వివరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో ఆసక్తి కర అంశాలు చోటు చేసుకుంటున్నాయి. సుప్రీం ఆదేశాల తరువాత స్పీకర్ తన కార్యాచరణ వేగవంతం చేసారు. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. వారు తాజాగా స్పీకర్ నోటీసులకు తమ సమాధానం ఇచ్చారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. ఇద్దరు ఎమ్మెల్యేల విషయంలో మాత్రం కొంత సస్పెన్స్ కొనసాగుతోంది. దీంతో ఇప్పుడు స్పీకర్ నెక్స్ట్ స్టెప్ ఏంటనేది రాజకీయం గా ఉత్కంఠ పెంచుతోంది. స్పీకర్ జారీ చేసిన ఫిరాయింపు నోటీసులకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు సమాధానం ఇచ్చారు. తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని ఈ మేరకు సభాపతి నోటీసులకు సమాధానం ఇచ్చారు. అయితే కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్‌ను కోరినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణలో పలు లీగల్ జడ్జిమెంట్లను కూడా ఉదహరించినట్లు తెలిసింది.
ప్రధానంగా తాము పార్టీ మారలేదని బీఆర్ఎస్ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని, ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు మూడు నెలల్లోగా వీరి పైన నిర్ణయం తీసుకోవాలని సూచించటంతో సభాపతి వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీచేశారు. దీంతో, స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, సంజయ్, గూడెం మహిపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలిచ్చారు. కానీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ మాత్రం సమాధానాలివ్వడానికి తమకు మరికొంత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు సమాచారం. తాము ఎక్కడా పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని బీఆర్ఎస్కు రాజీనామా చేయలేదని అభివృద్ధి పనుల

2లో..

## కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందో లేదో తెలియదు

### - ఎలాంటి హామీలు ఇవ్వలేను
### - మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని స్థానికులు ఆయనను కోరగా తాను హామీలు ఇవ్వనని వచ్చేసారి తాను మళ్లీ గెలుస్తానో లేదో తెలియదన్నారు. ఒకవేళ తాను గెలిచినా కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందో లేదో తెలియదని అందుకే ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వలేనని చెప్పారు. మన చేతుల్లో ఉన్నది అయితే ఇవ్వొచ్చుని హామీ ఇచ్చి మోసం చేయడం తనకు ఇష్టం లేదన్నారు. అయితే తన వంతుగా ప్రయత్నం చేస్తానని చెప్పారు. బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవంలో మంత్రి ఈ కామెంట్స్ చేశారు. మంత్రి వ్యాఖ్యలు విన్న ప్రజలు, అక్కడున్న కార్యకర్తలు షాక్‌కు గురయ్యారు. కొందరు "సార్, అధికార పార్టీలో ఉన్నారనే విషయం మర్చిపోయి మాట్లాడారేమో" అని చెవులు కొరుక్కున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపుతాయో, దీనిపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్
# ప్రమాణ స్వీకారం

### - ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
### - హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ,

2లో..

# నేపాల్ సంక్షోభానికి తెర

### - తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కీ



**ఖాట్మండు (ప్రశ్న న్యూస్)** నేపాల్ లో ఐదు రోజులుగా నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర పడేలా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జెన్ జడ్ నిరసనల కారణంగా దేశంలో తలెత్తిన సంక్షోభానికి తెరదించేందుకు నేపాల్ అధ్యక్షుడు, ఆర్మీచీఫ్ కలిసి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దీంతో జెన్ -జడ్ నిరసనకారులు కోరుకున్న విధంగా దేశ మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీని తాత్కాలిక ప్రధానిగా ఎంచుకున్నారు. దీంతో ఆమె ప్రధానిగా

2లో..

## మ్యాన్‌హోల్ ఘటనకు
# పూర్తి బాధ్యత హైడ్రాదే

### - కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని యాకత్‌పురలో స్కూల్ నుంచి వస్తున్న చిన్నారి మ్యాన్‌హోల్ పడిన ఘటన వైరల్ అయ్యింది. దానిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అసలు అధికారులు, సిబ్బంది ఏంచేస్తున్నారని ప్రశ్నలు తలెత్తాయి. ఈ ఘటనతో తమకు సంబంధం లేదని జీహెచ్ఎంసీ ప్రకటించింది. ఎప్పటి నుంచో

2లో..

## అవినీతి అరికట్టకపోతే సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

### - ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత మరింత దూకుడు పెంచారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో అవినీతి పెరిగిపోతోందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో అవినీతిని అరికట్టకపోతే సీబీఐకి కంప్లైంట్ చేస్తానని హెచ్చరించారు. ఇక సింగరేణి అవినీతిలో కాంగ్రెస్ నేతలకు కూడా ముడుపులు అందుతున్నాయని

2లో..

## హైదరాబాద్ మెట్రోపై ఎల్అండ్‌టీ సంచలన లేఖ

### - విస్తరణపై నీలి నీడలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రో రైలుపై ఎల్అండ్ టీ కీలక ప్రకటన చేసింది. నష్టాలతో మెట్రో నిర్వహణ

2లో..

# దేశం మొత్తం తెలంగాణ వైపు చూడాలి

ఉంటుందని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ క్రమంలోనే బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకని వాటిని మొదట అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆలయాల అభివృద్ధితో పాటు ఆయా ప్రాంతాల్లో శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రవాణాదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని చెప్పారు.మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సూచించారు. గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాలను సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలనిసీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం

కోరల్లో చిక్కుకుపోయి, తీవ్ర అవస్థలు పడుతూ ఉంటాయి. గత కొన్నేళ్లుగా ఈ కాలుష్యం సమస్య విపరీతంగా పెరిగిపోయి అనేక శ్వాసకోశ వ్యాధులకు కారణం అవుతోంది. వృద్ధులు, చిన్న పిల్లలు శీతాకాలం వచ్చిందంటే చాలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలో అయితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ మొదటివరుసలో ఉంటుంది తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అదే సమయంలో ఢిల్లీతోపాటు భారత్‌లోని మరిన్ని నగరాలు కూడా ఈ పొల్యూషన్ లిస్ట్‌లో ఉండటం చర్చనీయాంశంగా మారుతోంది.కాలుష్య కట్టడికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో మాత్రం ప్రయోజనం కల్పించడం లేదు. ఈ నేపథ్యంలోనే శీతాకాలం వచ్చిందంటే చాలు ఢిల్లీ సహా దేశంలోని కాలుష్యం ఎక్కువగా ఉండే నగరాల్లో భారీగా ఆంక్షలు విధిస్తారు. ఇక మరీ ముఖ్యంగా బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తారు. దేశ రాజధాని ఢిల్లీ, ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో బాణసంచా కాల్చడంపై పూర్తిగా నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. బాణసంచాపై కేవలం ఢిల్లీలో మాత్రమే నిషేధం విధిస్తే సరిపోతుందా అని ప్రశ్నించింది. ఢిల్లీలో అమలు చేసినట్లు దేశవ్యాప్తంగా బాణసంచాపై ఎందుకు నిషేధం విధించకూడదు అంటూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ తీవ్ర వాయు కాలుష్యం ఉన్నప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే బాణసంచాపై నిషేధం ఎందుకు విధించాలని ఈ సందర్భంగా శుక్రవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశంలో పండుగ సీజన్‌కు ముందు ఈ బాణసంచా అంశంపై అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఎన్‌సీఆర్‌లో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు ఉన్నప్పుడు దేశంలోని ఇతర నగరాల్లోని ప్రజలకు ఎందుకు ఉండదని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. బాణసంచాపై ఏదైనా విధానం ఉంటే అది దేశవ్యాప్తంగా ఉండాలని.. కేవలం ఢిల్లీ కోసం మాత్రమే ఉండకూడదని వ్యాఖ్యానించారు. గతేడాది తాను అమృత్‌సర్‌లో ఉన్నప్పుడు అక్కడ, ఢిల్లీ కంటే ఎక్కువగా కాలుష్యం ఉందని కాబట్టి బాణసంచాపై ఏదైనా నిషేధం విధించాలని ప్రభుత్వం భావిస్తే అది దేశవ్యాప్తంగా ఉండాలని సీజేఐ పేర్కొన్నారు.ఈ క్రమంలోనే బాణసంచా కంపెనీల తరపున పలువురు లాయర్లు వాదనలు వినిపించారు. బాణసంచాపై నిషేధం విధించడం కారణంగా ఆ పరిశ్రమపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికుల ఉపాధి దెబ్బతింటోందని వాదించారు. ఈ నేపథ్యంలోనే నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహాయంతో హరిత బాణసంచాను తయారు చేయడానికి బాణసంచా పరిశ్రమ సిద్ధంగా ఉందని కోర్టుకు తెలిపారు. ఇక ఈ బాణసంచాకు సంబంధించి అమికస్ క్యూరీగా ఉన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ ఇప్పటికే హరిత బాణసంచాపై నేషనల్ ఎన్విరాన్‌మెంటర్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం చేస్తోందని సుప్రీంకోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ కేసులో తదుపరి విచారణను సెప్టెంబర్ 22వ తేదీకి వాయిదా వేసింది. దీంతో ఈ విచారణలో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఓట్ల చోరీ కాదు.. ఎమ్మెల్యే చోరీ

పార్టీ మారిన ప్రతీ ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ అగ్రనేతలు స్వయంగా కలిశారని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ టికెట్ మీద ఎన్నికల్లో గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారని ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీఆర్ నిలదీశారు. పార్టీ మార్పుపై రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# మేము పార్టీ మారలేదు

కోసమే ముఖ్యమంత్రిని కలిశామని ఆ సందర్భంగా మర్యాదపూర్వకంగా కండువా కప్పారని వివరించినట్లు సమాచారం. పైగా అది కాంగ్రెస్ పార్టీ కండువా కాదని అని 8 మంది ఎమ్మెల్యేలు వేర్వేరుగా వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు వీరి సమాధానాల ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారుతోంది.

# మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్

సహా పెద్ద పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఈ పరిణామాలతో వైసీపీ వ్యూహం మార్చుకున్నట్లుగా కనిపిస్తోంది.

**- అమరావతి రాజధానిగా కొనసాగుతుంది: సజ్జల**

వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మరియు మాజీ మంత్రి సజ్జల రామకృష్ణ రెడ్డి మంగళగిరిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ, "వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, అమరావతి రాజధానిగా కొనసాగుతుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోనే నివసిస్తారు, విశాఖపట్నంకు వెళ్లరు" అని వ్యాఖ్యానించారు. గతంలో విశాఖపట్నంకు మారాలని ఆలోచించామని, కానీ అది సాధ్యం కాలేదనన్నారు. మూడు రాజధానులను ప్రజలు వద్దన్నారని అందుకే తాము పునరాలోచిస్తున్నామన్నారు. "లక్షల కోట్ల అప్పులు చేసి అమరావతి కట్టడానికి మేము వ్యతిరేకమే. బెజవాడ-గుంటూరు మధ్య రాజధాని నిర్మిస్తే రెండు నగరాలు బాగా అభివృద్ధి చెందేవి" అని సజ్జల వ్యాఖ్యానించారు.

**- అమరావతిని కొండవీటి వాగులో నిర్మిస్తున్నారు : అంబటి రాంబాబు**

టీడీపీ ప్రభుత్వం అమరావతి అభివృద్ధి పేరుతో చంద్రబాబు నాయుడు తన అనుచరులకు మాత్రమే ప్రయోజనం చేయాలని కుట్ర పన్నారు. మేము మళ్లీ రాజకీయంలోకి వస్తే, అమరావతి ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తాము, కానీ రాజధాని భావనను మార్చకుండా ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. కొండవీటి వాగులో అమరావతిని నిర్మిస్తున్నారని మునిగిపోయే చోట నిర్మిస్తున్నారన్నారు. అమరావతి ఒక్కటే రాజధాని కాదు గుంటూరు-విజయవాడ మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాము, అధికారంలోకి వస్తామని వ్యాఖ్యానించారు.

**- అమరావతికి మద్దతుగా వైసీపీ అధికారిక ప్రకటన చేస్తుందా.?**

రాజధాని అంశంపై వైసీపీలో గందరగోళం ఏర్పడినట్లుగా కనిపిస్తోంది. మూడు రాజధానులు వదిలేసి, అమరావతిని ఒప్పుకున్నట్టు కనిపించడంతో, పార్టీ కార్యకర్తలు తమ విధానం మారిందా అని వాకబు చేస్తున్నారు. అయితే పార్టీ నేతలు అమరావతి రైతుల్ని మభ్యపుచ్చడానికి ఇలాంటి మాటలు చెబుతున్నారని గతంలోనూ జగన్ తాను అమరావతిలోనే ఉంటానని చెప్పారని అంటున్నారు.?

వైసీపీ గతంలో అమరావతినే రాజధానిగా ఉంటుందని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానులు అనడం వల్ల ప్రజలు నమ్మకం కోల్పోయారు. మరోసారి అదే మాట చెప్పినా నమ్మరని టీడీపీ నేతలంటున్నారు.

# సుస్థిరతకు, నాయకత్వానికి మారు పేరు భారతదేశమే

చేస్తున్నామని వెల్లడించారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి వేర్వేరు అంశాలపై అభిప్రాయాలను వ్యక్తీకరించారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.

**- 2038 నాటికి భారత దేశం నెంబర్-1 అవుతుంది**

'రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది.'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.'2038 నాటికి భారత దేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029-2034 నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్ల సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు నిర్థిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా అమలు చేయాలి.'సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

**- సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి**

'సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం, అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ సమాజం గురించే ఆలోచించాలి.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**- మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు-2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి**

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు.'విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తి అవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభం అవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీ-నీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**- అమరావతి అభివృద్ధి అక్కడితో ఆగదు**

'అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటి రాక ముందు హైదరాబాద్‌లో ఎకరం రూ.1 లక్ష ఉండేది ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు.'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.'అమరావతి అభివృద్ధి నిరంతరం. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం.

విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయి' అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

**- భూమి ఇస్తే మెడికల్ కాలేజీ కట్టినట్టేనా.?**

మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు.

పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ గతంలో ట్యాంకర్లల్లో నీళు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి.

ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు.

తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.

# నేపాల్ సంక్షోభానికి తెర

ప్రమాణస్వీకారం చేసారు. ప్రధాని కేపీ శర్మ ఓలీ అవినీతి, బంధుప్రీతిపై ఆగ్రహంతో జెన్ జడ్ నిరసనకారులు సోషల్ మీడియాలో నిరసన తెలపడం, దీన్ని అణగదొక్కేందుకు సోషల్ యాప్స్ పై ప్రభుత్వం నిషేధం విధించడం, దీనిపై ఆగ్రహంతో నిరసనకారులు రోడ్లపైకి వచ్చి హింసకు పాల్పడటం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేసేశారు. అనంతరం కొత్త ప్రధానిని ఎంచుకోవడంపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. చివరకు జెన్ -జడ్ నిరసనకారులు, అధ్యక్షుడు రామచంద్ర పౌడేల్, ఆర్మీ ఛీఫ్ అశోక్ రాజ్ సిగ్డేల్ కలిసి ఉమ్మడిగా దేశ ఏకైక మహిళా ఛీఫ్ జస్టిస్ గా పనిచేసిన సుశీలా కర్కీని తాత్కాలిక ప్రధానిగా ఎంచుకున్నారు. అదే సమయంలో పార్లమెంట్ ను రద్దు చేయాలని నిర్ణయం కూడా తీసుకున్నారు. తాత్కాలిక ప్రధానిగా రాత్రికి బాధ్యతలు స్వీకరించనున్న సుశీలా కర్కీ చిన్న కేబినెట్ ఏర్పాటు చేసుకుని ఈ రాత్రికే తొలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

రాత్రికి జరిగే కేబినెట్ భేటీలోనే దేశ పార్లమెంట్ రద్దుతో పాటు 7 రాష్ట్ర అసెంబ్లీల రద్దుకు కూడా నిర్ణయం తీసుకోనున్నారు. అనంతరం దేశంలో పరిస్థితుల్ని చక్కదిద్దిన తర్వాత కొత్త ప్రధాని, ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు వీలుగా ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సుశీలా కర్కీకి నిజాయితీపరురాలిగా, న్యాయకోవిదురాలిగా పేరుంది. ఆమె ప్రధానిగా బాధ్యతలు చేపడితే నేపాల్ కు తొలి మహిళా ఛీఫ్ జస్టిస్ తో పాటు తొలి మహిళా ప్రధానిగా కూడా రికార్డుల్లోకి ఎక్కుతారు.

# మ్యాన్‌హోల్ ఘటనకు పూర్తి బాధ్యత హైడ్రాదే

ఈ మ్యాన్‌హోల్ నిర్వహణ హైడ్రా చూస్తుందని పేర్కొంది. దీంతో అందరి కళ్లు హైడ్రాపై పడ్డాయి. స్కూల్ నుంచి వస్తున్న టైంలో ఓ చిన్నారి ఆటోను చూస్తు మ్యాన్‌హోల్‌లో పడిపోయారు. వెంటనే పాపతో వచ్చిన మహిళ చూసి వెంటనే పైకి తీసుకొచ్చేందుకు యత్నించారు. చుట్టుపక్కల వాళ్లు కూడాచూసి ఆమెకు సాయం చేశారు. మొత్తానికి పాపను జాగ్రత్తగా అంతా కలిసి బయటకు తీశారు. ఈ దృశ్యాలు సమీపంలో ఉన్న సీసీటీవీల్లో రికార్డు అయ్యాయి. అవి కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వీడియోను చూసిన నెటిజన్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఇలా మ్యాన్‌హోల్స్ మూతలు తెరిచిపెడితే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు మ్యాన్‌హోల్స్‌లో పడి మనుషులు చనిపోయిన సంగతి అధికారులకు గుర్తు లేదా అని నిలదీశారు. అందరూ జీహెచ్ఎంసీని ప్రశ్నించారు.

అధికారులు, సిబ్బంది ఏం చేస్తున్నారని మండిపడ్డారు. వస్తున్న విమర్శలపై స్పందించిన జీహెచ్ఎంసీ ఆ ఘటనతో తమకు సంబంధం లేదని ప్రకటించింది. ఎప్పటి నుంచో మ్యాన్‌హోల్ నిర్వహణ హైడ్రా పరిధిలోకి వెళ్లిందని పేర్కొంది. మ్యాన్‌హోల్ నిర్వహణ హైడ్రా చూస్తోందని తెలియడంతో జనాలు మరింతగా రియాక్ట్ అయ్యారు. హైడ్రా అధికారులకు భవనాలు కూల్చివేతలో ఉన్న ఆసక్తి మ్యాన్‌హోల్స్ మూసివేయడం లేదని విమర్శించారు. అన్ని వైపుల నుంచి విమర్శలు వస్తున్న వేళ హైడ్రా స్పందించక తప్పలేదు. జరిగిన ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చుకున్నారు. తమకు తమ వల్లే జరిగిందని అంగీకరించారు. మ్యాన్‌హోల్ ఘటనకు హైడ్రాదే పూర్తి బాధ్యతని రంగనాథ్ ప్రకటించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇంఛార్జ్ అజాగ్రత్త వల్లే ఇదంతా జరిగిందన్నారు. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

# అవినీతి అరికట్టకపోతే సీబీఐకి ఫిర్యాదు చేస్తాం

తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇక రానున్న సింగరేణి ఎన్నికల్లో హిందూ మజ్దూర్ సభ గెలుస్తుందని కవిత తేల్చి చెప్పారు. ఇటీవల హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎమ్మెల్సీ కవితను హెచ్ఎంఎస్ శ్రేణులు ఘనంగా సత్కరించారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్-సింగరేణి జాగృతి నేతృత్వంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత సింగరేణిలో అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హిందూ మజ్దూర్ సభ జెండా ఎగురుతుందని ఆమె తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే సింగరేణిలో పెరుగుతున్న అవినీతిని రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని సంచలన ఆరోపణలు చేశారు. సింగరేణిలోని ప్రతీ కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని దానిలో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్ద నేతలకు అందుతోందని కవిత ఆరోపించారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. ఈ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలను కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవినీతిపై స్పందించకుంటే తామే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని కవిత స్పష్టం చేశారు.హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా తనను ఎన్నుకుని తనకు ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల మంచి కోసం పనిచేస్తానని కవిత హామీ ఇచ్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గత ఎన్నికల్లో పోటీ చేయలేదని వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజానికి సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌కు గెలిచే సత్తా లేదని అప్పుడు ఉన్న రాజకీయ నేపథ్యం కారణంగా అలాంటి పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణిలో ఇప్పుడు ఉన్న ఎర్రజెండా కాకుండా మరో జెండా ఎగరబోతోందని తెలిపారు. హెచ్ఎంఎస్, తెలంగాణ జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయని కవిత తేల్చి చెప్పారు. సింగరేణి కార్మికులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత భరోసా ఇచ్చారు.

# హైదరాబాద్ మెట్రోపై ఎల్‌అండ్‌టీ సంచలన లేఖ

తమ వల్ల కాదని తేల్చి చెప్పింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎవరికైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేసింది. నష్టాలను భరించలేని స్థాయికి వెళ్లినపోయినట్టు కేంద్రానికి రాసిన ఓ లేఖలో వెల్లడించింది. దీంతో మెట్రో విస్తరణపై నీలినీడలు కమ్ముకున్నాయి. హైదరాబాద్ మెట్రో విస్తరణకు రేవంత్ సర్కారు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే డీపీఆర్ పంపించిన అక్కడి నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఎల్ అండ్ టీ భారీ ట్విస్ట్ ఇచ్చింది. ఇప్పుడు నడుస్తున్న మెట్రో లేన్‌పై కీలక విషయాలు కేంద్రం దృష్టికి తీసుకొచ్చింది.

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్‌లలో నడుస్తోంది. ఏది కూడా లాభాల్లో లేదని కేంద్రానికి ఎల్ అండ్‌టి వివరించినట్టు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో దీన్ని నడిపే సాహసం చేయలేమని తేల్చి చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వాలకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్టు లేఖలో పేర్కొందని అంటున్నారు. ఎస్పీవీ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తే నడపడానికి తమకు అభ్యంతరం లేనట్టుగా తెలిపిందట.

పెండింగ్‌లో ఉన్న విస్తరణ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒత్తిడి వస్తున్న తరుణంలో వాస్తవ పరిస్థితి తెలియజేయాలని ఎల్ అండ్ టీకి కేంద్రం లేఖ రాసింది. దీనిపై స్పందించిన ఎల్ అండ్ టీ ప్రస్తుతం నడుస్తున్న రూట్‌లలో ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టం చేసింది. ఉద్యోగుల జీతాలు, విద్యుత్ బకాయిలు చెల్లించడానికే సరిపోవడం లేదని అన్నారు.

టికెట్ ధరలు కూడా పెంచుకునే అవకాశం లేకపోవడం, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు కూడా రావడం లేదని ఇలా వివిధ కారణాలతో నష్టాల్లో కురుకుపోయినట్టు వెల్లడించారు. దేశంలోనే పీపీపీ పద్ధతిలో నిర్మించి 2017లో హైదరాబాద్ మెట్రోను ప్రారంభించారు. 2020 నాటికి ఐదు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఎల్ అండ్ టీకి ఇవ్వాల్సి ఉంది. దీనికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కూడా ఇవ్వడం లేదని లేఖలో తెలిపారు. ఇలా రోజు రోజుకు బకాయిలు పేరుకుపోయి సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడా ఇబ్బందిగా మారుతోందని పేర్కొన్నారు. అందుకే తమ వాటాను విక్రయించేందుకు సిద్ధమని ఎల్ అండ్‌టీ పేర్కొంది. నష్టాలతో ఎన్నో రోజులు నడపలేమని చేతులెత్తేసింది. ఇప్పుడు ఈ లేఖ మెట్రో విస్తరణ పడుతుందనే చర్చ నడుస్తోంది.

# కూకట్ పల్లి లో జోయాలుక్కాస్ రెండవ షోరూం గ్రాండ్ ఓపెనింగ్

**కష్టమర్ల కు అందుబాటులో ప్రపంచస్థాయి ఆభరణాలు**

**సామాన్యులకు సైతం సరసమైన ధరల్లో జూవెల్లరి**



కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్) ప్రపంచంలోని అభిమాన ఆభరణాల వ్యాపారి జోయాలుక్కాస్,శుక్రవారం కూకట్‌పల్లిలో తమ రెండవ, సరికొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించి మరొక మైలురాయిని చేరుకున్నారు.ఈ ప్రారంభోత్సవ వేడుక కన్నుల పండుగగా జరిగింది. ప్రముఖులు, సెలబ్రిటీలు, జోయాలుక్కాస్ గ్రూప్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రారంభ ఆఫర్ గా వ్యవధిలో ప్రతి కొనుగోలుపై ప్రతి కస్టమర్‌కు ఒక ఖచ్చితమైన ఉచిత బహుమతి లభిస్తుంది.ఈ కొత్త షోరూమ్ అంతర్జాతీయ ప్రమాణాల ఇంటీరియర్, విశాలమైన లేఅవుట్, వెచ్చని, కస్టమర్ ఫస్ట్ విధానంతో ఆభరణాల రిటైల్ రంగంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది. వినియోగదారులు ప్రతి సందర్భానికి,అభిరుచికి తగినట్లుగా రూపొందించబడిన సాంప్రదాయం నుండి సమకాలీన డిజైన్‌ల వరకు ఉన్న ఆభరణాల సేకరణల అవార్డు గెలుచుకున్న పోర్ట్‌ఫోలియోను అన్వేషించవచ్చు.ప్రదర్శించబడిన సేకరణలలో అనుగ్రహ టెంపుల్ జ్యువెలరీ, ప్రైడ్ డైమండ్స్,ఎలిగాంజా పోల్కీ డైమండ్స్, యువ ఎప్రీడే జ్యువెలరీ, అపూర్వ యాంటిక్ కలెక్షన్ మరియు రత్న ప్రెషియస్ స్టోన్ జ్యువెలరీ ఉన్నాయి. బంగారం, వజ్రాలలో సరికొత్త 2025 డిజైన్‌లు కూడా ఉన్నాయి, ఇవి ఖచ్చితంగా ఆభరణాల ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తాయి.ప్రారంభోత్సవం సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ,కూకట్ పల్లి లో తమ రెండవ షోరూమ్‌ను ప్రారంభించడం,ప్రపంచ స్థాయి ఆభరణాలు, కస్టమర్ సేవ యొక్క మా వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం మాకు గర్వంగా ఉంది. ప్రతి కొత్త ప్రారంభోత్సవం ప్రపంచాన్ని అలంకరించే మా దృష్టిని బలోపేతం చేస్తుంది. మా నమ్మకమైన కస్టమర్‌ల విశ్వాసం, ప్రేమను ప్రతిబింబిస్తుంది. జోయాలుక్కాస్ యొక్క అసమానమైన శోభను అనుభవించడానికి షోరూమ్‌ను సందర్శించమని మేము అందరినీ ఆహ్వానిస్తున్నాము అన్నారు. జోయాలుక్కాస్ కూకట్‌పల్లి షోరూమ్ ఇప్పుడు సాధారణ ప్రజల కోసం తెరవబడింది, వినియోగదారులు వారి అత్యుత్తమ సేకరణలను అన్వేషించడానికి ఒక అసాధారణమైన షాపింగ్ ప్రయాణాన్ని ఆస్వాదించడానికి స్వాగతం పలుకుతోంది. అని తెలిపారు.

# సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలి

**అలియాస్ పేర్ల కార్మికుల సమస్యలు**

**మానవతాదృక్పదంతో పరిష్కరించాలి**

**వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి**

**సింగరేణి సీఎండీని కోరిన హెచ్**

**ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని, దసరాకు ముందే బోనస్ కార్మికులకు అందజేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, కార్మిక నాయకులు, కార్మిక కుటుంబాలతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ను కలిసి పలు సమస్యల పై మెమోరాండం ఇచ్చారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ, అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరిన నలుగురు కార్మికులను డిస్మిస్ చేయడం దారుణమని వారికి ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలని కోరామన్నారు. మెడికల్ బోర్డు వల్ల నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అలాగే గతంలో మాదిరిగా నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. పదో తరగతి పాస్ కాలేదనే సాకుతో పెండింగులో పెట్టిన ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలి అని ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగలు ఇవ్వాలని కొరమని చెప్పామన్నారు.పెండింగ్ లో ఉన్న క్లరికల్ పరీక్ష నిర్వహించాలి అని పరీక్షకు సిద్ధం అయినా అభ్యర్థులకు న్యాయం చేయాలి.నిమ్స్ టారిఫ్ పేరిట నాణ్యమైన వైద్యం అందలేకపోతుంది దీని స్థానంలో సిజిహెచ్ఎస్ పాలసీ అమలు చేసి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలి.భూనిర్వాసితులకు కంపెనీ లో ఉద్యోగం ఇచ్చే విధంగా పాలసీ చేయాలి అని కోరారు గతంలో 600 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించిన విధంగా ఇతరులకు కూడా ఉద్యోగం ఇవ్వాలి. 190/240 నిండిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ గా రెగ్యులరైజ్ చేయాలి. పెర్క్ అలవెన్సు పై టాక్స్ రద్దు చేయాలి, ప్రతి ఏరియాలో సీబీఎస్సీ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, తాము లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారని తెలిపారు.

## బాలల రక్షణపై అవగాహన ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం

నర్సంపేట, : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ప్రపంచ బాలల రక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు దేవిశ్రీ మాట్లాడుతూ, చిన్నపిల్లలపై పెరుగుతున్న లైంగిక వేధింపులు, మానసిక వేధింపులపై అవగాహన కల్పించారు. పిల్లలు భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలని, అవసరమైతే 1098 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

## వరంగల్‌లో ధర్నా.. పోలీసులకు, రైతులకు మధ్య తోపులాట

వరంగల్ వెస్ట్, : %వరంగల్ జిల్లా రాయపర్తిలో యూరియా కొరతకు నిరసనగా రైతులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. రైతుల ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఈ ఆందోళనలో వేలాది మంది రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనగా, పోలీసులకు, రైతులకు మధ్య తోపులాట జరిగింది.

# ముందస్తు ఫీజులు పేరుతో విద్యార్థులను వేధించవద్దు



తార్నాక(ప్రశ్న న్యూస్)ఉస్మానియా యూనివర్సిటీ లో పీ.జీ సెకండ్ ఇయర్ విద్యార్థుల హాస్టల్, మెస్, కాలేజీల రెన్యువల్ పేరుతో ఫీజుల వసూలు చేసే పద్ధతిని ఓయూ అడ్మినిస్ట్రేషన్ విరమించుకోవాలని, సీ.పీ.జెట్ ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు పొడిగించాలని కోరుతూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డి.టు.వి.సి ప్రొఫెసర్ జితేందర్ నాయక్ , సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ లకు జార్జిరెడ్డి పి డి ఎస్ యు నేతలు వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయని కారణంగా లక్షలాది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లాంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో స్కాలర్షిప్ అర్హత కలిగిన విద్యార్థుల నుండి అన్యాయంగా ముందస్తు ఫీజులు వసూలుకి తెగపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మెస్ రెన్యువల్ పేరుతో, కోర్సు రెన్యువల్ పేరుతో విద్యార్థుల నుండి ముందస్తు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు ఇవ్వలేను కానీ మంచి భవిష్యత్ ను అందించే విద్య ను ఉచితంగా అందిస్తానని ఓయూ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు విరుద్ధంగా ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండే ఉస్మానియా యూనివర్సిటీలో ముందస్తు ఫీజుల పేరుతో వేధింపులకు గురి చేయడం దారుణమని అన్నారు. మరోవైపు ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ నిజాం, సైఫాబాద్, సికింద్రాబాద్ కళాశాలలో డిగ్రీ కోర్సులు పూర్తి చేసుకొని ఉన్నత విద్యా కోసం వెళ్ళే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు చెల్లించాలనడం దారుణమని అన్నారు. సోమవారం సి.పి.జెట్ ఆన్లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గడువు తేదీని పొడిగించాలి డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ సానుకూల నిర్ణయం తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటేష్, ఓయు నాయకులు విజయ్ కుమార్, బాలకృష్ణ, రాజు, సుజాత,అనిత, సంధ్య, శ్రావణి, విజయ్, అభినవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు జీవితం అంకితం చేసిన ఏచూరి ఆశయాలు సాధిస్తాం

మధిర,: ప్రజా ఉద్యమాలకే జీవితాన్ని అంకితం చేసిన సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా, ఆయన ఆశయాలను సాధిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం రామిశెట్టి పుల్లయ్య భవనంలో వెంకటపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సీతారాం ఏచూరి వర్ధంతి

సత్తుపల్లి,: శుక్రవారం వేంసూరు మండలంలోని మర్లపాడు గ్రామంలో సీఐటీయు ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పౌరులు అధికారులను ప్రశ్నించే సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ, పోడు పట్టాలు వంటివి యూపీఏ ప్రభుత్వ హయాంలో సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి తెచ్చిన ఘనత అని అన్నారు. సభలో ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలని ధర్నా

ఖమ్మం, : తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని శుక్రవారం ఖమ్మం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సూపర్డెంట్ కి వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే రైతులు నష్టపోతున్నారని, నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన సర్వే నిర్వహించి పత్తి, పెసర రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీజేపీ సేవా పఖ్వాడా కార్యక్రమాలపై సమావేశం

వైరా,: శుక్రవారం చింతకానిలో బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి అధ్యక్షతన మండల కార్యశాల జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 'సేవా పఖ్వాడా' పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ రాఘవ, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ థీమ్‌తో చేపట్టే కార్యక్రమాల గురించి కార్యకర్తలకు వివరించారు.

## యూరియా పంపిణీని పర్యవేక్షించిన ఎస్పీ, రైతులకు ఇబ్బంది వద్దని ఆదేశం

డోర్నకల్,: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పరిశీలించారు. ఈ సందర్భంగా, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. నాణ్యమైన యూరియాను సకాలంలో అందించడంపై ఆయన దృష్టి సారించారు. రైతుల అవసరాలను తీర్చడంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ వెస్ట్,: హన్మకొండ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయంలో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి, మహిళల ఆనందానికి తీజ్ పండుగ ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ప్రొఫెసర్ సురేష్ లాల్, డా. జి రాజు నాయక్, అశ్విన్ రాథోడ్, వినోద్ లోక్ నాయక్, మాలోత్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత

మహబూబాబాద్,: మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత తీవ్రమైంది. యూరియా కోసం విక్రయ కేంద్రాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్, తొర్రూర్, ఇనుగుర్తి, నెల్లికుదురు, దంతాలపల్లి వంటి ప్రాంతాల్లోని యూరియా విక్రయ కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, యూరియా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలతో రైతులకు కొంత ఊరట లభించింది.

# ఆదిలాబాద్ కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన నిపుణుల కమిటీ

ఆదిలాబాద్, : ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవనం కూలిన ఘటనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ శుక్రవారం పరిశీలన జరిపింది. హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణుల బృందం, ఆర్అండ్బీ అధికారులతో కలిసి కూలిపోయిన భవన భాగాలను, మిగతా భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భవనం వినియోగానికి పనికొస్తుందా లేదా అనే విషయంపై సమగ్ర సమీక్ష చేసి, పూర్తిస్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ టీ షర్టను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బోథ్, : గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ టీ షర్టను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత సామాజిక సేవలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. తన తల్లి జ్ఞాపకార్థం సొసైటీని స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యరాజ్ ఉపారపును ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

## కొరటికల్-లింగంపల్లి రహదారి పనులు నత్తనడకన, గ్రామస్తుల ఆవేదన

నిర్మల్, : నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ నుండి లింగంపల్లి వెళ్లే రహదారి గత సంవత్సరం భారీ వర్షాలకు దెబ్బతింది. అధికారులు టెండర్ వేయగా, ఒక కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నారు. అయితే, గత నాలుగు ఐదు నెలలుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో గ్రామస్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ గ్రామస్తుల మాటలను పట్టించుకోవడం లేదని, కల్వర్టు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగలేదని, వేసిన పైపులు కూడా వర్షాలకు కొట్టుకుపోయాయని గ్రామస్తులు వాపోయారు. అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన అధికారుల చొరవకు విజ్ఞప్తి

ముథోల్, : నిర్మల్ రూరల్ మండలం చిట్యాల గ్రామంలో యూరియా కోసం రైతులు శుక్రవారం క్యూలైన్లలో నిలబడి పోటీపడ్డారు. నిర్ణీత సమయంలో యూరియా అందక, రోజువారీ పంపిణీ కేంద్రాల వద్ద తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. సంబంధిత అధికారులు యూరియా సరఫరా విషయంలో తగిన చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన



జగిత్యాల,: జగిత్యాల రూరల్ మండలం చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద రూ.19 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంఆర్వో వరంధన్, ఎంపివో రవి బాబు, ఎంఈవో గంగాధర్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేట మండల బిఆర్ఎస్ కు ఎదురు దెబ్బ

వేములవాడ, : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ నర్సయ్య, వట్టిమల్ల మాజీ సర్పంచ్ దర్శనాల శంకరయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి తాము కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు.

## పాఠశాల జలమయం.. చిక్కుకున్న 32 మంది విద్యార్థులు

కరీంనగర్, : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైంది.

పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తోంది. దీంతో బాలికల వసతి గృహంలో 32 మంది విద్యార్థినులు చిక్కుకున్నారు. శుక్రవారం ఉదయం గ్రామస్తుల సహాయంతో వారిని సురక్షితంగా బయటకు తరలించారు. పాఠశాల చుట్టూ వరద నీరు చేరడంతో పాఠశాలకు సెలవు ప్రకటించారు.

## ఎల్ఓసీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి,: పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన సిలివెరీ రాహుల్, సుల్తానాబాద్ కి చెందిన చింతల అలేఖ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్, గాంధీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రాహుల్ కు రూ. 2.50 లక్షలు, అలేఖ్యకు రూ. 1.75 లక్షల విలువైన ఎల్ ఓ సీ చెక్కులను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు

**- వ్యాయామ ఉపాధ్యాయులు( పిడి)హరిబాబు**



ఓజిలి ( ప్రశ్న న్యూస్) మండల స్థాయి లో పాఠశాలల విద్యార్థులకు 69 వ స్కూల్ గేమ్స్ యు - 14,17 బాల, బాలికలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయులు( పిడి)హరిబాబు తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓజిలి హైస్కూల్లో ఈనెల 16, 17 వ తేదీ లలో అతలిటిక్స్ మరియు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్, యోగా, చెస్ ఈ క్రీడా పోటీలు ఓజిలి మండలం లోని అన్నీ ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని. స్కూల్ గేమ్స్ లో పార్టిసిపేషన్ చేయాలని మండల విద్యాశాఖ ధికారిణి శైలజా, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ క్రీడలు మండల స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ జరుగుతాయి అన్నారు . సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు డివిజన స్థాయిలో ఆడుతారని ఆయన పేర్కొన్నారు. 1.ఖో ఖో 2. కబడ్డీ 3. వాలీబాల్ 4. అథ్లెటిక్స్ 5. చెస్ 6. యోగ 7. బ్యాట్మెంటన్ ఈ క్రీడలకు వయోపరిమితి యు-14 ఇయర్స్ (01- 01- 2012 తర్వాత జన్మించి ఉండాలి ) 6వ తరగతి నుంచి 9వ తరగతి లోపు చదువుతూ ఉండాలని తెలియజేశారు. యు ఎ17 ఇయర్స్ (01-01-2009 తరువాత జన్మించి ఉండాలని తెలియజేశారు ) 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లోపు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడలకు సంబంధించి మండల కోఆర్డినేటర్ ఆబోతుల హరిబాబు వ్యాయామ ఉపాధ్యాయులు (9618487664) సంప్రదించవలసినదిగా ఆయన తెలియజేశారు.

## గ్రూప్ 1 పరీక్షను తక్షణమే రద్దు చేయాల్సిందే




తార్నాక (ప్రశ్న న్యూస్) గ్రూప్ 1 పరీక్షను తక్షణమే రద్దు చేయాలని ఓయూ పరిశోధక విద్యార్థి ప్రభాకర్ చౌటి, తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నిరుద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌటి, శ్రీకాంత్ యాదవ్ లు మాట్లాడుతూ... తాజాగా వెలువడిన హైకోర్టు తీర్పు మరోసారి టీజీపీఎస్సి నిర్లక్ష్య వైఖరిని బహిర్గతం చేసిందన్నారు. ఇప్పటికీ రెండుసార్లు పరీక్ష రద్దయినా, తప్పుల నుంచి ఎలాంటి పాఠం నేర్చుకోలేదన్నారు.ప్రిలిమ్స్,మెయిన్స్ కి వేర్వేరు హాల్ టికెట్ నంబర్లు ఇవ్వడం వల్ల ట్రాకింగ్, ఆడిట్ వంటి కీలక అంశాలు ప్రభావితమయ్యాయన్నారు.పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ పక్షపాతం బయట పడిందన్నారు. కొన్ని సెంటర్లు పూర్తిగా మహిళలకు, కొన్ని పురుషులకు మాత్రమే కేటాయించబడగా, కొన్ని కేంద్రాల్లో పెద్ద ఎత్తున అభ్యర్థులు టాప్ 500లో ఉండగా, మరికొన్ని సెంటర్లలో ఒక్కరు కూడా లేకపోవడం మోడరేషన్ లోపాన్ని స్పష్టంచేసిందన్నారు. ఇదే విధంగా వరుస హాల్ టికెట్ నంబర్లకు అదే మార్కులు రావడం అనేది తీవ్రమైన మానిప్యులేషన్ సంకేతమని కోర్టు అభిప్రాయపడిందని తెలిపారు. ప్రభుత్వం జీవో నెంబర్ 29ను రద్దు చేసి, జీవో నెంబర్ 55ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ బెంచ్‌లో అప్పీల్ వేయడం వలన గ్రూప్1 ప్రక్రియను మరింత కాలం జాప్యానికి గురిచేసే చర్య మాత్రమే అవుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన 11 సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఒక్క గ్రూప్1 పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇకపై అభ్యర్థుల భవిష్యత్తు నాశనం కాకుండా తక్షణమే కొత్త పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి రాజేష్ చౌహన్, సురేష్, రాజ్ కుమార్ యాదవ్, పృథ్వీరాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ - వాహన తనిఖీలు నిర్వహిస్తాం

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**- డ్రంక్ అండ్ డ్రైవ్ లో 130 మందికి జరిమానా**




వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 130 మంది మందుబాబులు పట్టుబడ్డారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.ఆదేశాల మేరకు 14 రోజులుగా నిర్వహించిన తనిఖీలలో వీరిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి తీర్పు ప్రకారం: 70 మంది ద్విచక వాహనదారులకు రూ.2,000 (ఒక్కొక్కరికి),30 మంది ద్విచక్ర వాహనదారులకు రూ.5,000 (ఒక్కొక్కరికి),30 టూ వీలర్,ఫోర్ వీలర్ వాహనదారులకు రూ.10,000 (ఒక్కొక్కరికి) జరిమానాలు విధించబడ్డాయని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పట్టణంలో కౌన్సెల్లింగ్ నిర్వహించి వారిని భవిష్యత్తులో జాగ్రత్త పాటించాలని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో ప్రతి వ్యక్తికి తల్లిదండ్రుల లేదా కుటుంబ పెద్దల సమక్షంలో సలహాలు ఇచ్చి, ఇంకెప్పుడూ మద్యం సేవించి వాహనాలు నడుపమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్,వాహన తనిఖీలు నిత్యం నిర్వహిస్తామని,పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, నియమావళిని ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, పోలీస్ వెరైఫికేషన్‌లో సమస్యలు రావచ్చని హెచ్చరించారు.

## వెంకట్రావుపల్లిలో యువకుని ఆత్మహత్య

**బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ముకుంద అనిల్ (22) ఒంటరిగా కిరాణా షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు నెలలుగా ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం కారణంగా మానసిక సమస్యలకు లోనైన అనిల్, శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుప పైపుకి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి ముకుంద రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వెల్లడించారు.

## గోపయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన సాబీర్ పాషా..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 12: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దుద్దుకూరి రామారావు తండ్రి దుద్దుకూరు గోపయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు, వారి భౌతిక కా యానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సబీర్ పాషా ఉలవలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, సీపీఐ నాయకులు ఎల్లంకి మధు,గార్ల పాటి వీరభద్రమ్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 12: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ పి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం 3.30 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏన్కూర్ మార్కెట్ కార్యదర్శి బజార్, మరియు సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 25వ తేదీ నాటికి టెండర్ ప్రక్రియ ముగియను%శీ%దని అన్నారు. టెండర్ల ప్రక్రియ అనంతరం పనులను ప్రారంభిస్తామని ఈ ఏడాది నుంచి పత్తి కొనుగోళ్ల ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరు చేసిన నిధులతో చెట్లను తొలగించి మట్టిని చదును చేసే పనులను చేపడతామన్నారు. అదేవిధంగా ఒక షెడ్డు, రెండు క్యాబేన్లను నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు, వ్యాపారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

## రాష్ట్రంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం

**ఏపీ గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్య**



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలు హామీల్లో భాగంగా ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సలహా మండలి సభ్యుడు ఎం సుబ్బయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అనంతపురంలో సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే పంతాలో కూడా సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసి మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే కొంతమంది వైసీపీ నేతలు ప్రజల్లో రైతుల్లో ఆందోళరేకితించే రీతిలో అసత్య ప్రచారాలు చేస్తూ ఉన్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయడం లేదంటూ తాజాగా వైస్ సిపి నాయకులు పోరుబాట పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లడం తగదన్నారు. రైతాంగానికి అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని వైసిపి నేతల బురిడీ మాటల నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు.ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

## ప్రజల సహకారం కోరుతూ మత్తు పదార్థాలపై పోలీసుల సోదాలు

**- గంజాయి, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తప్పవు**

**- టాస్కోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ : శ్రీకాంత్**

**- వేములవాడలో పాన్, కిరాణా షాపులపై ఆకస్మిక తనిఖీలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల్లో పోలీసు నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్నవారు, విక్రయించినవారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే పాన్ షాపులు, కిరాణా షాపులు లేదా ఇతర షాపుల్లో మత్తు పదార్థాల విక్రయంపై ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## గవర్నమెంట్ స్కూల్లో మాస్టార్ గా మారిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పనే నా ధ్యేయం**

**- పిసి హృదయాలను గెలుచుకుని,వారి బాగోగులు పై టిచర్లకు సూచనలు ఎమ్మెల్యే**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ నిన్న కొత్త అవతారంలో కన్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్వయంగా ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు జీవిత పాఠాలు బోధించారు.అంతకు ముందు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో ఎమ్మెల్యే చిట్ చాట్ చేశారు.అనంతరం స్కూల్ గదిలోకి వెళ్ళి విద్యార్థులు వేసిన రంగు రంగుల చిత్రాలను పరిశీలించి పిల్లలను అభినందించారు.అలాగే స్టూడెంట్స్ ఫ్రొగ్రేస్ కార్డులను చూసి, ఉపాధ్యాయులకు పిల్లల్లో చురుకు తనము,వారిలో ప్రతిభను గుర్తించి వారిన మరింత మేధావులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మీ పైన ఉందన్నారు.విద్యర్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మీ పాఠాలు బంగారు భవిష్యత్తుబాగు కోసం మరింత శ్రద్ధ తీసుకోవాలి ఉపాధ్యాయులకు సూచించారు.నిన్న శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తిరుమలగిరి ఏడో వార్డు లాల్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వారికి కావలసిన మౌలిక వసతులను,పలుసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే పాఠశాల ప్రాంగణం మొత్తం విద్యార్థినులతో కలిసి తిరిగి అనంతరం10వ తరగతి విద్యార్థులతో లైబ్రరీ గదులకు వెళ్లి విద్యార్థినులతో కలివిడిగా మాట్లాడి వారు చెప్పిన విషయాలన్నీ కూలకశంగా విన్నారు.పాఠశాలలో సోషల్ ల్యాబ్ ఏర్పాటు,కంప్యూటర్ ల్యాబ్ పరికరాలు, నైపుణ్యాలు పెంచుకోవడానికి మంచి పుస్తకాలు,క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రి, వాలీబాల్ కోర్టు,మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్డు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయాలనేదే నా ధ్యేయమని చెప్పారు.సిఎంఎనుముల రేవంత్ రెడ్డి విద్య మీద మక్కువతో విద్యాశాఖను కూడా వారే చూస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని,నేను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అందరికి తెలియజేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులకు ఎస్సే రైటింగ్, క్రీడా విభాగాలలో పోటీలను ఏర్పాటు చేద్దాం అనుకుంటున్నానని దానికి ఉపాధ్యాయులు సహకరించి ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అత్యధిక నిధులు కేటాయిస్తుందని,పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య,మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం ఎన్ని నిధులైనా తీసుకువస్తానని కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని దానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థినీ, విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు మురళి ముదిరాజ్,నాయకులు నాగినేని సరిత,సదానంద్, తిరుమల గిరి పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ రఘు చందర్ ని కలిసిన రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్

**-క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010**

**-జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ**




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా డీఎస్పీ రఘు చందర్ ని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ) విధి విధానాల గురించి, జిల్లా డీఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ కౌన్సిల్ మెంబర్ సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జిల్లా డీఎస్పీ రఘు చందర్ తో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ (జిల్లా హాస్పిటల్స్, క్లినిక్స్, డయాగ్నొస్టిక్ సెంటర్స్ రిజిస్ట్రేషన్, రెగ్యులేటరీ అథారిటీ) 2010 గురించి చర్చించినట్టు తెలిపారు.

## బండపల్లి లో బీజేపీ పై యూత్ కాంగ్రెస్ ఫైర్

- ఓటు హక్కు రక్షణకు బూత్ స్థాయిలో సమరయాత్ర
- కేంద్ర సంస్థలతో కుమ్మక్కై ఓటు దోపిడీ చేసిన బీజేపి
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్ మండిపాటు



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలో ఓటు చోరీని అరికట్టే దిశగా యూత్ కాంగ్రెస్ "నా ఓటు… నా హక్కు" పేరుతో బలమైన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో,వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆధ్వర్యంలో చందుర్తి మండలం, బండపల్లి గ్రామంలోని బూత్ నం.10లో శుక్రవారం భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ – గత ఎన్నికల్లో కేంద్ర సంస్థలు, బీజేపీ కుమ్మక్కై లక్షలాది ఓట్ల దోపిడీ జరిగిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు పవిత్ర హక్కు అని, దానిని దోచుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని అన్నారు. బూత్ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు దోపిడీని అడ్డుకోవాలని, అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేక నేరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బండపల్లి ప్రజలు, స్థానిక నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో అవగాహన కోసం పోస్టర్లు, ప్రచార పత్రాలు పంపిణీ చేయగా, బూత్ సమస్యలను గుర్తించి నియంత్రించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలపై ఆకర్షితులై హస్తం గూటికి చేరిన బండ నర్సయ్య

- కోనరావుపేట మండల బీఆర్ఎస్ కు షాక్ - కీలక నేతల రాజీనామా
- కాంగ్రెస్ లో చేరికలతో వేములవాడ రాజకీయాలకు కొత్త ఊపు



కోనరావుపేట (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండల బిఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వట్టిమల్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్యతో పాటు అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో బండ నర్సయ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరాను. ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు సాగుతాను" అన్నారు.

## రాజన్న సేవలో తెలుగు సినిమా నటుడు చిన్నా



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో తెలుగు సినిమా నటుడు చిన్నా స్వామివారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, ప్రసాదాన్ని అందజేశారు.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన విశ్రాంత పంచాయతీ కార్యదర్శి "మొహ్మద్ యూసఫ్" కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, గుడిసె దేవరాజు, శీలం విజయ్ యాదవ్, ఉమర్, షరీఫ్ తదితరులున్నారు.

## ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక "బతుకమ్మ పండుగ"

- రాష్ట్ర ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- బొజ్జపల్లి లో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ





వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణం, బొజ్జపల్లి లో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 5వ వార్డు మహాలక్ష్మి విధి, నాంపల్లి, బొజ్జపల్లి లో పలు కుల సంఘ, మహిళా సంఘ భవనాల నిర్మాణానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను ఆయన అందజేశారు. బొజ్జపల్లిలో మహిళ సంఘ భవనం, బతుకమ్మ తెప్ప, పెద్దమ్మతల్లి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గత పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణను తిరిగి అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని, 48 గంటల్లోనే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభించామని గుర్తు చేశారు.అలాగే పంట రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న వడ్లకు బోనస్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాల పెంపు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ అని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రతీకగా నిలుస్తుందని, బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణం భవిష్యత్‌లో మరింత విస్తృతంగా వేడుకలను నిర్వహించేందుకు తోడ్పడుతుందన్నారు.

## సెప్టెంబర్ 15,16 తేదీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణ రెడ్డి ఉత్తర్వుల ఆదేశానుసారం డిగ్రీలో తొలిసారిగా సెప్టెంబర్ 15, 16 నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వం డిగ్రీ కళాశాల ధర్పల్లిలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీటు పొందిన విద్యార్థు లకు ఫీజు రియంబర్స్మెంట్ కు అవకాశం ఉండదని తెలిపారు.

## కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలన

- పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



కోనరావుపేట (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల రైతు వేదికల్లో యూరియా పంపిణీని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పరిశీలించారు. యూరియా పొందేందుకు వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.జిల్లాకు వచ్చిన యూరియా వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్‌కు వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం మొత్తం 1500 బస్తాలు వచ్చినట్లు తెలిపారు. అవసరమైన మేరకే ఎరువులు వినియోగించాలని, అధికారులు ఇచ్చే సూచనలను రైతులు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు కలెక్టర్‌తో ఉన్నారు.

## బీజేపీ బోయినిపల్లి మండల శాఖలో సేవా పక్షం కార్యశాల



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నేతృత్వంలో సేవా పక్షం మండల కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుబాల శ్రీనివాస్ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న సేవా కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా జరిగే ఈ సేవా పక్షం కార్యక్రమాల్లో పరిశుభ్రత, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోడీ జీవితం పై ప్రదర్శనలు, క్రీడా పోటీలు, చిత్రలేఖనం పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దారి నరసింహా చారి, సేవా పక్షం కన్వీనర్ గుడి రవీందర్ రెడ్డి, సారంపల్లి రాజు, కిరణ్, మెరుపుల గంగాధర్,భోగోజి గంగాధర్ చారి, కొండం శ్రీనివాస్ రెడ్డి, అమిరిశెట్టి గంగయ్య,కళ్యాణం అనిల్, రాచర్ల రాజేశం,ఎర్ర శ్రీకాంత్, చంద్రయ్య, రాజు, వినయ్, నవీన్, కిరణ్, మహేష్, మధు, రమేశ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాటంలో సీపీఐ త్యాగాలు మరువలేనివి

- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి : కడారి రాములు
- చందుర్తి మండలంలో సాయుధ పోరాట వారోత్సవం



చందుర్తి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం, చందుర్తి మండలం, బండపల్లిలో శుక్రవారం తెలంగాణా సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కామ్రేడ్ గడ్డం తిరుపతి రెడ్డి స్తూపానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం సీపీఐ పార్టీ ఇంచార్జి కడారి రాములు మాట్లాడుతూ – "భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అమోఘమైన త్యాగాలు చేసింది. వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించి పేదలకు భూములు పంచి గ్రామాలను విముక్తి చేశారు. అందుకే సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ పేరుతో దమనకాండ కొనసాగిస్తోందని, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో పాటు రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తేలేకపోయారని వ్యాఖ్యానించారు.సీపీఐ పార్టీ శతాబ్దం నుండి రైతులు, పేదలు, కార్మిక వర్గాల కోసం నిరంతర పోరాటం చేస్తోందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు కెవి అనసూర్య, కోరేపు క్రాంతి, పెంట రాజేశం, నారాయణ, రమేష్, శంకర్, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, ఎడపల్లి శ్రీను తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## తాటిపల్లి గ్రామ పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టిన వినోద్



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) గ్రామ పరిపాలన వ్యవస్థ బలోపేతానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నూతనంగా నియమితులైన 5000 మంది గ్రామ పాలనాధికారుల (జీపీవో)కు నియామక పత్రాలు అందజేసెల చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ఏ ఓ, గ్రామ పాలనాధికారుల (జీపీవో)కు నియామక పత్రాలు అందచేశారు. గ్రామ పాలనాధికారులగా విధుల నిర్వహణ మొదలైందని తెలిపారు. ఆత్మకూర్ గ్రామానికి చెందిన పురె వినోద్ జగిత్యాల రూరల్ తాటిపల్లి గ్రామానికి గ్రామ పాలనాధికారిగా నియమితులయ్యారు,విధుల నిర్వహణ మొదలైందని తెలిపారు.

## జగిత్యాల ఆడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ)గా బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్

-మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సంఘం
-అధ్యక్షులు అరుణ్ కుమార్ -ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య



జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా ఆడిషినల్ కలెక్టర్(లోకల్ బాడీ)గా బాధ్యతలు స్వీకరించిన రాజా గౌడ్ ను జగిత్యాల జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సంఘం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛము అందజేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రావు, ధూస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు అర్చన కుమారి, జి పి ఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి..

బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి'. ఇందులో యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్, అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. రొమాంటిక్ కామెడీ చిత్రంగా రాబోతుండగా.. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్, మెంటర్ డిసిపుల్ ఫిల్మ్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుసుకుంటున్న ఈ మూవీ అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తోంది. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు సమాచారం. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి' ట్రైలర్ సెప్టెంబర్ 15న రాబోతున్నట్లు టాక్. ఇక ఈ పోస్ట్‌కు "నీరీక్షణ ముగిసింది. ప్రేమ, రంగుల అతిపెద్ద వేడుక సిద్ధంగా ఉంది. మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# 'కాంత'
## సినిమా విడుదల వాయిదా..

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, భాగ్య శ్రీ బోర్సే కాంబోలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1950 మద్రాస్ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోంది. దీనిని స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది. తాజాగా, మూవీ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ ట్విట్టర్ ద్వారా ఓ కీలక నోట్ రిలీజ్ చేశారు. "మా ప్రియమైన ప్రేక్షకులందరికీ నమస్కారం. కాంత టీజర్ విడుదలైన రోజు నుంచి మీరు చూపించిన ప్రేమ, ఆప్యాయం, మద్దతు మమ్మల్ని ఎంతో హత్తుకుంది. అది మాకు చాలా విలువైనది.

మా చిత్రానికి సంబంధించి మీకు మరింత మెరుగైన అనుభూతి ఇవ్వాలనుకుంటున్నాం. 'కొత్త లోక' ఘన విజయంతో, చంద్ర బాక్సాఫీసులో దూసుకెళ్తూ కొనసాగాలని మేము కోరుకుంటున్నాం. అదే ఉత్సాహంతో, మిమ్మల్ని మరో అద్భుతమైన సినీ ప్రయాణంలోకి తీసుకెళ్లే ప్రత్యేక అనుభూతిని మేము సిద్ధం చేస్తున్నాం. ఆ దృష్ట్యా మా చిత్రం 'కాంత' విడుదల వాయిదా పడిందని మీకు తెలియజేస్తున్నాం.

కొత్త రిలీజ్ తేదీని త్వరలోనే ప్రకటిస్తాము. అంతవరకు మాకు ఇలానే అండగా నిలుస్తారని ఆశిస్తున్నాము. త్వరలోనే మీ అందరినీ థియేటర్లలో కలవాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాము" అని రాసుకొచ్చారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న దుల్కర్ అభిమానులు, సినీ ప్రియులు తీవ్ర నిరాశ చెందుతున్నారు.

# ఆయనతో నా ప్రయాణం అందంగా ఉంటుంది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది రాజా సాబ్'. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. షూటింగ్ కంప్లీట్ కాకపోవడం వల్ల విడుదల వాయిదా పడింది. దీంతో ఈ సినిమా డిసెంబర్ 5న రాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ మూవీకి సంబంధించిన అప్డేట్స్ కోసం డార్లింగ్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా వెయిట్ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక మోహన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "ప్రభాస్ చాలా అద్భుతమైన వ్యక్తి. ఆయన వయసులో నాకంటే పెద్దవాడు. కానీ ప్రభాస్‌ను చూసినప్పుడు అలా అనిపించదు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మధురంగా అనిపించింది. 'ది రాజాసాబ్'లో మా ప్రయాణం చాలా అందంగా ఉంటుంది. నిజానికి మేము సినిమాను పూర్తి చేశాము. ప్రస్తుతం కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉంది. మీ అందరినీ అలరించేందుకు మా సినిమా సిద్ధంగా ఉంది" అని చెప్పుకొచ్చింది.

# క్లీన్ ఫ్యామిలీ సినిమా



హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో తేజ సజ్జా మీడియాతో మాట్లాడుతూ,'ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకోవడంతోపాటు తనకి, యోధులుకి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి తను ఎంత దూరం వెళ్తాడు?, తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు?, ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మొత్తం దాదాపు 9 యాక్షన్ బ్లాక్ ఉన్నాయి. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే ఛాలెంజ్‌గా అనిపించింది. ఎన్ని రిస్కులు, ఛాలెంజ్‌లు తీసుకున్నా సరే.. ఆడియన్స్ రిలీజ్ రోజు ఎంత థ్రిల్ అవుతారు అనేదే గుర్తొస్తుంటుంది. శ్రియ, జగపతిబాబుతో నేను చిన్నప్పుడు కలిసి నటించాను. వాళ్ళందరితో మళ్ళీ ఇప్పుడు కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మనోజ్ చాలా పవర్ ఫుల్ క్యారెక్టర్ చేశారు. ఒక జీవితాన్ని చూసి వచ్చిన పాత్ర. ఆ పాత్రకి ఒక ఫిలాసఫీ ఉంటుంది. ఒక పెద్ద డేంజర్ క్రియేట్ చేయగల క్యారెక్టర్. హీరో ఎలా ఎదుర్కోగలడు అనిపించేలా ఉండే క్యారెక్టర్. హరి గౌర సినిమాకి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. నిర్మాత విశ్వప్రసాద్ చాలా ప్యాషన్ ఉన్న నిర్మాత. ఆయన స్వేచ్ఛ ఇవ్వడం వల్ల మాకు ఇంకా బాధ్యత పెరిగింది. ఇది పక్కా క్లీన్ ఫ్యామిలీ సినిమా. పిల్లలు, పెద్దలు అందరూ సకుటుంబంగా విచ్చేసి థియేటర్‌లో ఎంజాయ్ చేయాల్సిన సినిమా. ఇది తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

# విజువల్ వండర్

హీరో తేజ సజ్జా నటించిన పాన్-ఇండియా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈనెల 12న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా కథానాయిక రితికా నాయక్ మీడియాతో మాట్లాడుతూ,'నా తొలి చిత్రం 'అశోకవనంలో అర్జున కళ్యాణం' తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తున్నప్పుడు ఇందులో అవకాశం వచ్చింది. అద్భుతమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది. ఇందులో చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. హిమాల యాల్లో ఉండే ఒక మాంక్ క్యారెక్టర్. తనలో గ్రేట్ ఎనర్జీ ఉంటుంది. ఇంతకంటే ఎక్కువగా నా పాత్ర గురించి రివీల్ చేయకూడదు. ఇందులో ఉన్న యాక్షన్ అడ్వెంచర్ ఆడియన్స్‌కు గొప్ప అనుభూతినిస్తుంది. తేజ చాలా ప్రొఫెషనల్. డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు. మనోజ్ చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. జగపతిబాబుతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్రీయాతో స్క్రీన్స్ షేర్ చేసుకోవడం మంచి ఎక్స్‌పీరియన్స్. కార్తీక్ మంచి విజన్ ఉన్న డైరెక్టర్. సినిమాని చాలా అద్భుతంగా తీశారు. దాదాపు 80% లైవ్ లొకేషన్స్‌లో షూట్ చేశాం. హరి గౌర అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పాటలు విజువల్‌గా చాలా అద్భుతంగా ఉంటాయి. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. ఈ సినిమా కోసం మా నిర్మాతలు ఎక్కడా రాజీపడలేదు. వారి కష్టానికి మంచి ఫలితం వస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.



# బన్నీ వాస్ చెప్పిన భలే నిజం



లిటిల్ హార్ట్స్ సక్సెస్ మీట్ సందర్భంగా నిర్మాత బన్నీ వాస్ ఒక భలే నిజం చెప్పారు. ఇప్పుడీ సినిమా చూసి యూత్ చిత్రాలు మళ్ళీ విరగదీస్తున్నాయని పదే పదే ఇలాంటి ప్రయత్నాలు తొందరపడి చేస్తే కాళ్ళు విరగొట్టుకోవడం ఖాయమని నేరుగా స్టేజి మీదే చెప్పేశారు. ఎందుకంటే ఇండస్ట్రీలో ఒక ట్రెండ్ ఎప్పటి నుంచో ఉంది. ఒక జానర్ లేదా సబ్జెక్టుకి సంబంధించిన సినిమా హిట్ అయితే చాలు అదే కోవలో పదులు వందల సంఖ్యలో తీస్తూనే పోతారు. చిత్రం వచ్చినప్పుడు ఇదే జరిగింది. జాతిరత్నాలు టైంలోనూ ఇలాంటివి చూశాం. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ వంతు వచ్చింది. అందుకే బన్నీ వాస్ ముందస్తుగా హెచ్చరిక చేశారు. ప్రాక్టికల్ గా చూస్తే లిటిల్ హార్ట్స్ కూడా ఈటివి విన్, ఆదిత్య హాసన్, బన్నీ వాస్, వంశి నందిపాటి లాంటి బ్రాండెడ్ చేతులు అండగా నిలబడ్డాయి కాబట్టి థియేటర్ రిలీజ్ ఈజీ అయ్యింది. ప్రమోషన్లకు కోటిన్నర ఖర్చు పెట్టడం చిన్న నిర్మాతల వల్ల కాదు. ఇంత పుష్ చేసి డిస్ట్రిబ్యూషన్ రూపంలో అండగా నిలబడ్డారు కాబట్టి లిటిల్ హార్ట్స్ ఎక్కువ శాతం జనాలకు రీచ్ అయ్యింది. కానీ అలా అందరికీ సాధ్యం కాదు. ముఖ్యంగా రెండు మూడు కోట్లలో సినిమా తీసి బయ్యర్లు లేక, థియేటర్ అగ్రిమెంట్లకు డబ్బులు లేక, పబ్లిసిటీ కోసం చేయూతనిచ్చే అండ కోసం ఎదురు చూస్తున్న చోటా ప్రొడ్యూసర్లు చాలానే ఉన్నారు. సో లిటిల్ హార్ట్స్ విజయంలో కీలక భూమిక పోషించిన బన్నీ వాస్ చెప్పినదాంట్లో వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. ఆయనే అన్నట్టు ఫైనల్ గా గెలిచేది కంటెంటే. అది ఆడియన్స్ మెచ్చుకునేలా ఎలా ఇస్తామనేది ఇక్కడ కీలకం. అంతే తప్ప చేతిలో బడ్జెట్ ఉన్నంత మాత్రనా థియేటర్లలో సినిమాలు ఆడవు. ఓటిటిలు పరిగెత్తుకుంటూ వచ్చి వీటిని కొనరు. లిటిల్ హార్ట్స్ సక్సెస్ చూసి కొందరు ఇంటర్ అమ్మాయి అబ్బాయి ప్రేమకథలను తెరకెక్కించే ప్రయత్నాల్లో ఉన్న మాట నిజం. అది వినే బన్నీ వాస్ బహుశా హింట్ ఇచ్చారేమో. ఏది ఏమైనా ఇంత పెద్ద విజయం సాధించడంతో లిటిల్ హార్ట్స్ టీమ్ ఆనందం మాములుగా లేదు.

# జాతకం మార్చేసిన 200 కోట్ల సినిమా



ఇండస్ట్రీలో అంతే. ఒకే ఒక్క సినిమా రాత్రికి రాత్రి జాతకాలను మార్చేస్తుంది. చిరంజీవికి ఖైదీ, నాగార్జునకు శివ అలా నిలిచిపోయినవే. కాకపోతే హీరోయిన్లకు ఇలాంటి బ్రేక్స్ దొరకడం కష్టం. విజయశాంతికి కర్తవ్యం లాగా ప్రతి ఒక్కరికి అవి సాధ్యం కావు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ సుడి బాగుంది. ఇటీవలే విడుదలైన కొత్త లోక చాప్టర్ 1తో ఏకంగా 200 కోట్ల క్లబ్బులో అడుగు పెట్టడంతో తన స్టార్ డమ్ అమాంతం పెరిగిపోయింది. లోకకు సంబంధించి లీడ్ రోల్ తనదే కావడంతో హీరో నస్లీన్ ఎక్కువసేపు కనిపించినా కూడా ఆమె స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేకపోయాడు. అలా కళ్యాణికి దశ తిరుగుతోందన్న మాట. తొమ్మిది సంవత్సరాల క్రితం వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ సరైన బ్రేక్ కోసం చాలానే ఎదురు చూసింది. తెలుగులో డెబ్యూ చేసిన హలో పోయినా చిత్రలహరి మంచి హిట్ గానే నిలిచింది. కానీ రణరంగం డిజాస్టర్ కావడంతో మళ్ళీ ఈ వైపుకు రాలేదు. మలయాళం, తమిళం మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఇప్పటిదాకా ఈ అమ్మాయికి పెర్ఫార్మన్స్ పరంగా గొప్ప మార్కులు పడేవి కాదు. హృదయం, తాలుమాల నుంచి తనలో నటిని బయటికి తీసుకురావడం మొదలుపెట్టింది. లోకలోనూ కథ డిమాండ్ మేరకు సీరియస్ ఎక్స్ ప్రెషన్లు ఎక్కువ పెట్టింది కానీ యాక్టింగ్ పరంగా మెరుగయ్యిందనేది వాస్తవం. కూతురు సక్సెస్ పట్ల తండ్రి ప్రియదర్శన్ చాలా సంతోషంగా ఉన్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడిగా ఒకప్పుడు ఎన్నో సూపర్ హిట్స్ ఇచ్చిన ఈయన ఇప్పుడు కూడా డైరెక్షన్ చేస్తూనే ఉన్నారు. 90 దశకంలో నాగార్జున నిర్ణయం, బాలకృష్ణ గాండీవం తీశారు కానీ ఆ రెండూ ఆశించిన అంచనాలు అందుకోలేకపోయాయి. తర్వాత మళ్ళీ ఇటువైపు రాలేదు.

# యూరియా కొరత తీరేదేన్నడు

**- తెల్లవారకముందే యూరియా కోసం బారులు తీరుతున్నారు**

**- నిలబడలేక చెప్పులు క్యూలో పెడుతున్నరైతులు**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 12 :** యూరియా కొరత కారకులు ఎవరు అని దుమ్మెత్తి పోసుకోవడంలో ప్రధాన పార్టీల నాయకులు హోరాహోరీగా పోటీ పడుతున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ విఫలం అని కొంతమంది వాదిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కొరత ఏర్పడుతుందని ఇంకొందరు వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా యూరియ దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు మాత్రం తమ సమస్య ఎప్పుడు తీరుతుందా అనేది అర్థం కాక యూరియ బస్తాల కోసం తెల్లారక ముందే పనులన్నీ మానుకుని లైన్ లో క్యూ కడుతున్నారు.

### ఇంకెన్ని రోజులు రైతులకు తిప్పలు...

గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం రైతు వేదికల వద్ద రాత్రి, పగలు, మగ ఆడ తేడా లేకుండా విక్రయకేంద్రాల వద్ద క్యూలో నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇలా కొరత ఏర్పడటంపై తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. అధికారులపై తిరగబడుతూ నాయకులకు శాపనార్ధాలు పెట్టె స్థితికి దిగజారిపోయింది. చేతికి వస్తున్న పంటకు సరైన సమయంలో ఎరువు వేయకపోతే తీవ్రంగా నష్టం జరుగుతుందని రైతులు ఆవేదనతో యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచే క్యూ కట్టారు. గంటల తరబడి యూరియా కోసం క్యూలో నిలబడలేక రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో పెట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోజుల తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్న సరిపడా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం తెల్లవారుజాము నుంచి గంటల తరబడి నిరీక్షించిన యూరియా దొరకడం లేదని ప్రభుత్వం వెంటనే యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**- బోధన బాల్యదశనుంచే విద్యార్థులకు అవసరం**

**- జి.హెచ్.యమ్. కొండవీటీ ఆరోగ్యం**




**పాపన్నపేట్(ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలోని కొడపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండురోజులు నిర్వహించిన కాంప్లెక్స్ ఉపద్యాయ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పాపన్నపేట్ మండలం లోని 3 కాంప్లెక్స్ పాఠశాలల కు చెందిన 150 మంది ఉపద్యాయులు ఏఐ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపద్యాయులకు ఏఐ శిక్షణ ద్వారా నైపుణ్యాలను నేర్పించడం వలన వారు విద్యార్థులకు మేలైన విద్య ను నేర్పించటం చాలా అవసరం అయిన ప్రక్రియ అన్నారు. విద్యా శాఖ తెలంగాణా లో ప్రతి విద్యార్థి కి మేలైన నాణ్యమైన విద్యని అందించాలనే లక్ష్యం తో ప్రవేశపెట్టిన శిక్షణ అందరూ వినియోగించుకోవాలని అని జి హెచ్ యమ్ కొండవీటీ ఆరోగ్యం తెలిపారు. విద్యార్థులకు ప్రాథమికస్థాయిలో బోధన-అభ్యాస పద్ధతులను మెరుగుపరచడం కోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులందరూ ఏఐ ని సులభంగా అభ్యసించవచ్చని ఉపాధ్యులకు విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు పాపన్నపేట్ రిసోర్స్ పర్సన్స్ రవేందరెడ్డి,సంతోష్పంతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత

**- భ్రూన హత్యల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**- మోర్ద్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు అండే కంటి శ్రీనివాస్**



**రాజేంద్రనగర్( ప్రశ్న న్యూస్)** ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని భ్రూణ హత్యలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోర్డ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అండే కంటి శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడపిల్లల సంరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోర్డు స్వచ్ఛంద సంస్థ, రిషి క్లినిక్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు మోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లి కడుపులో ఉండగానే వైద్య పరీక్షలు చేయగా గర్భం అని తెలిసిన మూడు నెలల తర్వాత ఆడబిడ్డ తెలియగానే ఊపిరి తీస్తున్న ప్రస్తుత సమాజంలో ప్రజా చైతన్యమే సమాజాన్ని పట్టిపీడిస్తున్న పలు సమస్యలకు భారతదేశంలో ఆరేళ్లలోపు ఆడపిల్లల సంఖ్య రాను రాను తగ్గిపోయిందని నివేదికను 1000 మంది పురుషులకు 916 మంది మహిళలు, ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి, కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే హర్యానా రాజస్థాన్ పలు రాష్ట్రాల్లో ఒక ఉద్యమంగా తీసుకున్నాయని, ఒక్క క్షణం ఆలోచించి భృణ హత్యలు నివారణ కోసం కృషి చేస్తే ఆడపిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. లేదంటే మానవమనగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు ఎవరిది.? శిక్ష ఎవరికి.?

**- ఎప్పుడు పరనింద లేనా.? - తప్పు ఎవరు చేసినా తప్పే.?**

**- మీడియం గొంతు నొక్కిస్తున్నారు**

**- నిజమైన జర్నలిస్ట్ లకు అందని అక్రిడిటేషన్, హెల్త్ కార్డు**

**- అక్రిడేషన్ల జారీలో అవినీతి బాగోతం స్పందించని ప్రభుత్వం**

**- డిపిఆర్ ఓ ల కనుసైగల్లో అనర్హులకు అక్రిడేషన్లు జారీ**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజాస్వామ్య వ్యవస్థలో పూర్తి పారదర్శకత పాటించాలి. అప్పుడే అర్హులైన లబ్ధిదారులకు చేరే అవకాశం ఉంటుంది. పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి వెన్నెముక లాంటివారు. అవినీతి ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే సైనికులు అలాంటి వారికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న అక్రిడిటేషన్ కార్డును కూడా ఆపడం హేయమైన చర్య దీనిని సీనియర్ జర్నలిస్ట్ లు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటూ అదే ప్రజలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రజలందరికీ ఉంటుంది. లిస్టును ఎందుకు రహస్యంగా ఉంచాల్సి వస్తుందని పలువురు జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి చర్యను విలేకరుల ముందు ఉంచే క్రమంలో ఎలాంటి గొప్యాతకు తావు లేని కార్యచరణను రూపొందించుకోవాలి. అలాకాకుండా కమిటీ నాయకులు తమకు తాము దైవాంశ సంభూతులుగా భావిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జీ ఓ ప్రకారం ఆన్లైన్ లో ప్రభుత్వం ఇచ్చిన గడువులో అప్లై చేసిన జర్నలిస్ట్ ల ఆర్టికల్స్ జాతచేయలేదని అనడం హాస్యాస్పదం. ఫ్రీలన్స్ జర్నలిస్ట్ లు 12ఆర్టికల్స్, బై లైన్, వారి పేరుతొ జాతచేసిన, ఆన్లైన్ లో లేవని సైట్ ఓపెన్ కావడం లేదని చెప్పడం కోసమేరుపు, తప్పులెన్ను వారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. అన్ని అర్హతలు ఉన్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను ఆపుతూ, తప్పుడు ఆరోపణలతో పై అధికారులకు ఉత్తరాలు రాస్తూ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ జర్నలిస్టులను అవమానపరచడం జుగుప్సకారంగా జర్నలిస్ట్ లకు ఏవగింపు కలిగిస్తున్నాయి. అధికారం ఉంది కదా అని హద్దు పద్దు లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో వాడకూడని పదజాలంతో పై అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇలాంటి సుద్ధ పూసలు సుద్దులు చెబుతున్నారు. ఆత్మ పరిశీలన ఆవగింజంతైనా ప్రదర్శించకుండా జర్నలిస్టులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. అబద్దాలను అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా డీపీఆర్వోలు గతంలో కమిటీల పేరుతో అనర్హులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయడం వారి బాధ్యతరాహిత్యానికి నిదర్శనంగా మారింది. దుష్ప్రచారం అడ్డుకునేందుకు అన్ని యూనియన్లు కలిసి గా ముందుకు వస్తున్నాయి అక్రిడిటేషన్, హెల్త్ కార్డు తదితర విషయాల్లో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నిజామాబాద్ డిపిఆర్ఓ జర్నలిస్టుపై చేస్తున్న ఆధారాలు లేని నిందలు, అపోహలు, విమర్శలను వాస్తవాలకు ఆధారంగా తిప్పికొట్టాలని సీనియర్ జర్నలిస్టులు అంటున్నారు. ఆమె నిర్వహిస్తున్న నిద్రలో పూర్తిస్థాయి రాష్ట్ర విజిలెన్స్ అధికారులు వచ్చే విచారణ జరిపిస్తే పూర్తిస్థాయిలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నీతి, నిజాయితీ,నిబంధన అవసరం. అప్పుడే ప్రజాస్వామ్యం ఫారిడావిల్లుతుంది. లేదంటే నేపాల్ పరిస్థితి ఎదురవుతుంది. అన్ని అర్హతలు ఉండి క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే సీనియర్ జర్నలిస్టులపై డిపిఆర్ఓ తప్పుడు ఆరోపణలు చేయడం ఎంత మాత్రం మంచిది కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ ఆటో డ్రైవర్లు పండుగ వాతావరణంలో ఉన్నారు

**- నిధులు మెండుగా ఉండి సంక్షేమాలు చేయడం లేదు**

**- గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసింది**

**- సూపర్ సిక్స్ లో లేని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సూపర్ ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- ఆటో డ్రైవర్ల తరపున చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి**



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాహన మిత్ర పథకాన్నీ ప్రకటించిన నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి లు ఆటో డ్రైవర్లతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో ఉన్న లక్షలాది మంది ఆటో డ్రైవర్లు పండుగ వాతావరణం లో ఉన్నారని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే వారికోసం ఇంకా చాలా చేయాలనిపిస్తుంది అని అన్నారు. చంద్రబాబు వాహన మిత్ర ను ప్రకటించడం ఎంతో సంతోషమని, ఫ్రీ బస్సు వచ్చాక ఆటో డ్రైవర్ల పై కొత్త గొప్ప ప్రభావం పడిందని దానికి స్పందించిన చంద్రబాబు వెంటనే వాహన మిత్రను ప్రకటించారని అన్నారు. ప్రజలకు ఉచితంగా ఇవ్వడం ఆటో డ్రైవర్ను కాపాడటం రెండూ ప్రభుత్వం యొక్క బాధ్యతని తెలిపారు. నిధులు మెండుగా ఉండి సంక్షేమాలను చేయటం లేదని, గత వైసిపి ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 10,000 ఇచ్చి ఫైన్ల రూపాన తిరిగి 20,000 వసూలు చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్థికంగా బలపడాలని వారి బిడ్డలు ఉన్నత చదువులు చదవాలన్న ఆలోచనతో చంద్రబాబు వాహన మిత్ర తీసుకువచ్చారని అన్నారు. ఆటో డ్రైవర్ల అందరి తరపున చంద్రబాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ లో లేనటువంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సూపర్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో సూపర్ సిక్స్ ఎంతో మంది అవహేళన చేశారని గుర్తు చేశారు. ఇష్టమైన పరిస్థితుల్లో చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని ఆయన అనుభవంతో ఆదాయాన్ని ఎలా పెంచాలి ప్రజలకు ఎలా మేలు చేయాలి అని ఆలోచిస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఫైన్లు వేసే అయిన విషయాన్నీ కూడా ఆటో డ్రైవర్లకు తెలియకుండా పోలీస్ గ్రౌండ్ కు పిలిచి వేళల్లో ఫైన్ లు వేశారని, ఆ సమయంలో ఇంట్లో ఆడవారి పుస్తెలు తాకట్టు పెట్టి ఫైన్లు కట్టారని గుర్తు చేశారు. టిడిపి హయాంలో ఆటో డ్రైవర్లు స్వేచ్ఛగా ఆటోలు నడుపుకుంటున్నారని వారి శ్రేయస్సు కోసం ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర ప్రకటించారని అన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్మి నెల్లూరు నగరంలో మొట్టమొదటిగా వందలాదిమంది ఆటో డ్రైవర్లు పార్టీలో చేరారని, ప్రజా శ్రేయస్సే టిడిపి చంద్రబాబు ధ్యేయమని అన్నారు. వారితో పాటు కువ్వరపు బాలాజీ, మైనుద్దిన్, జాఫర్ షరీఫ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు**




రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్), సబ్ నేషనల్ ఇమినైజేషన్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం సమావేశం, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 12న జరగనున్న సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. నవజాత శిష్యులకు కూడా వేయించాలని కోరారు అక్టోబర్ 12 ఆదివారం రోజు పోలియో బూతులలో చుక్కలు వేస్తారని 13 నుంచి 15వ తేదీ వరకు గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఐదు సంవత్సరాల వయస్సు లోపు ఉన్న ప్రతి ఒక్క శిష్యులకు కూడా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఓ డాక్టర్ మురారి, డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ గీత, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సుధా, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ వినోద్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాకేష్, డాక్టర్ పూనమ్, డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హెూప్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ జన్మదిన వేడులు శుక్రవారం చందానగర్ గంగారంలోని హెూప్ కార్యాలయంలో వద్ద ఘనంగా జరిగాయి. ఆయన జన్మదిన పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ అరకపూడి గాంధీ విచ్చేసి రక్తదాని శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన 110 మందికి సర్టిఫికేట్లను అందచేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థిని నక్క రిషితకు రూ.1లక్ష రూపాయల చెక్కును ఆయన చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పోహ్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గాంధీ అభినందించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న అభాగ్యులకు ప్రాణదాతలు కావాలని, అదేవిదంగా విజయ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ ,హెూప్ ఫౌండేషన్ సభ్యులతో పాటు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫూట్ పాత్ ఆక్రమణలకు జీఎచ్ఎంసీ వత్తాసు

- రేవంత్ హయాంలో మితిమీరిపోతున్న ఫూట్ పాత్ కబ్జాలు
- జీఎచ్ఎంసీ ఆధికారుల ధనధాహనికి అన్యాక్రాంత మవుచున్న ఫూట్ పాత్ లు
- ఫూట్ పాత్ లపై వ్యాపారాలకు అనుమతులిస్తే పాధాచారుల పరిస్థితేంటి
- యూసూప్ గూడా మున్సిఫల్ సర్కిల్ ఆధికారుల కనుసన్నల్లోనే ఫూట్ పాత్ ల అక్రమణలు
- డబ్బిస్తే నడి రోడ్డుపై వ్యాపారాలకు అనుమతి
- ఎస్.ఆర్.నగర్ లో ఫూట్ పాత్ కబ్జాలపై విచారణ జరపాలి
- ఫూట్ పాత్ కబ్జాలపై నిబందనలు మరిచిన జీఎచ్ఎంసీ అధికార యంత్రాంగం
- అక్రమ అక్రమణలను వెంటనే తొలగించి ఫూట్ పాత్ లను రక్షించాలి







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాధాచారుల సౌకర్యార్థం ముందు జాగ్రత్తగా రోడ్లకు ఇరువైపుల ఫూట్ పాత్ లు నిర్మించి ట్రాఫిక్ సమస్యలు, ప్రమాధాల భారీ నుండి రక్షణ పొందేందుకే ఫూట్ పాత్ ల నిర్మాణం జరిగింది. ఫూట్ పాత్ లు కేవలం పాధాచారులకు మాత్రమే ఉద్దేశించబడిన్నాయి. కాని జీఎచ్ఎంసీ ఆధికారుల అవినీతి దాహనికి ఫూట్ పాత్ లు కబ్జాలకు గురై టీ కొట్లు, టిఫిన్ సెంటర్లు, కూరగాయల కేంద్రాలు, ఇతరత్ర బిజినెస్ సెంటర్లుగా రూపాంతరం చెందుతున్నాయి. తమ సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి పలురకాల కారణాలను చూపి ఫూట్ పాత్ లను అమ్ముకొని డబ్బు కూడబెట్టుకుంటున్న అధికారులపై చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ నిబందనల ప్రకారం ఫూట్ పాత్ లపై వ్యాపారాలు నిర్వహించుకోవడం కోసం అనుమతులు ఇస్తున్నారని, ఫూట్ పాత్ అక్రమణలతో పాధాచారులు ఎక్కడి నుండి సంచరించాలో జీఎచ్ఎంసీ కమీషనర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానమివ్వాలని పలువురు వృద్దులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన రహదారులలో పూర్తిగా ఫూట్ పాత్ లు అన్యాక్రాంత చేయబడ్డాయని, మిగిలిన వాటిపై అధికారుల కన్నుపడడంతో మరోకసారి అక్రమణలకు తెరలేపారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎస్.అర్ నగర్ నుండి ఈఎస్ఐ వెళ్ళే ప్రధాన రహధారిపై ఉన్న రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం ప్రహరి గోడను ఆనుకొని ఉన్న ఫూట్ పాత్ అక్రమణకు గురై టీకొట్లు, కూరగాయల విక్రయాలు, టిఫిన్ సెంటర్లు, పావురాల దాణా విక్రయాలతో అన్యాక్రాంతమైంది.

వీరందరు ఫూట్ పాత్ పై శాశ్వత నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవడంతో ఈ శాశ్వత నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయనేదే ప్రధాన ప్రశ్న. ఈ అక్రమ నిర్మాణాలన్ని యూసూప్ గూడ మున్సిఫల్ కార్యాలయ సిబ్బంది కనుసన్నల్లోనే జరుగుచుండగా, వీటి వెనక భారీగా డబ్బులు చేతులు మారినట్లు సమాచారం. ఇక్కడ డబ్బు ఇస్తే చాలు నడిరోడ్డుపై కూడా షాపులు కట్టుకునేందుకు అనుమతులు వస్తాయని స్తానికులు విమర్శిస్తున్నారు.

### స్త్రీశక్తీ ఫథకం పేరుతో ఫూట్ పాత్ పై శాశ్వత నిర్మాణం

స్త్రీశక్తి ఫథకం పేరుతో మరోసారి ఫూట్ పాత్ అక్రమణకు తెరలేపారు. ఎస్.అర్.నగర్ ప్రధాన రహధారిపై ఉన్న రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న ఫూట్ పాత్ ను అక్రమించుకొని సిమెంట్ పిల్లర్లతో శాశ్వత నిర్మాణానికి అంకురార్పణ చేసారు.దీనిపై రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం అడ్మినిట్రేషన్ విభాగం సిబ్బంది జీఎచ్ఎంసీ కమీషనర్, ఆర్డీఓ కు లిఖితపూర్వకంగా పిర్యాధు చేసారు. అయినను అక్రమార్కులు యధావిధిగా తమ పనులను కొనసాగించడం గమనార్హం. అయితే తమ వద్ద యూసూప్ గూడా మున్సిఫల్ సర్కిల్ ఆధికారుల అనుమతులున్నాయని చెప్పడం గమనార్హం. ఇప్పటికే ఇక్కడ ఫూట్ పాత్ పై కూరగాయల విక్రయ కేంద్రం పేరుతో శాశ్వత నిర్మాణం చేపట్టి దాని ప్రక్కన ఫూట్ పాత్ ను అక్రమించుకొని టిఫిన్ సెంటర్, కూరగాయల బిజినెస్, తదితర వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఇదిలాఉండగా ఫూట్ పాత్ లపై శాశ్వత నిర్మాణాలు చేపట్టి వ్యాపారులకు అద్దెకిచ్చి డబ్బు దండుకోవాలనే నిబందనలు వీరికి ఎక్కడి నుండి వచ్చాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### జీఎచ్ఎంసీ కమీషనర్ స్పందించాలి

ఎస్.అర్.నగర్ లోని రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్ర ముందు ఫూట్ పాత్ అక్రమణలపై జీఎచ్ఎంసీ కమీషనర్ వెంటనే స్పందించాలని ఇప్పటికే ఇక్కడ ఫూట్ పాత్ అక్రమణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అనుమతులిచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమణలను పూర్తిగా తొలగించి ఫూట్ పాత్ లు కేవలం పాధాచారుల వినియోగానికే అనే నిబందనలను పాటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పీర్జాదిగూడలో అక్రమ నిర్మాణాల జోరు

**- అక్రమ నిర్మాణాలపై కమిషనర్ మౌనమేలా**

టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతితో పుట్టగొడుగుల అక్రమ నిర్మాణాలు

కలెక్టర్ ఆదేశాలు బేకతార్ చేస్తున్న వైనం

చర్యలు తీసుకోక కాలక్షేపానికి పరిమితమైన టౌన్ ప్లానింగ్ అధికారులు

ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్న పట్టించుకోని ఉన్నతాధికారులు







**మేడిపల్లి(ప్రశ్న న్యూస్)** పీర్జాదిగూడ టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. పేదోళ్లు గూడు కట్టుకుంటే అందరి కన్నూ పడుతుంది. అధికారులు మొదలు స్థానిక నాయకులదాకా అనుమతులున్నాయా.? ఎక్కడినుంచి కడుతున్నారంటూ ఆరా తీస్తుంటారు. కానీ బుద్ధ నగర్ సర్కిల్ పరిధిలో మాత్రం సర్కారు ఖజానాకు భారీగా గండికొడుతూ జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మిన్నకుండి పోవడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ కమిషనర్ వత్రిలేశ్యామ్ రావు , టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రశాంతి యంత్రాంగం ఏం చేస్తోందంటూ స్థానికుల నుండి ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే నిర్మాణాలు చేపడుతుండటం, అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కొన్ని నిర్మాణాలు పిజ్జాదిగూడ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం. సాయి ఐశ్వర్య కాలనీలో ఎలాంటి మున్సిపాలిటీ పర్మిషన్ లేకున్నాను పెన్ట్ హౌస్ లు, షెడ్లు అనుమతులు తీసుకోకుండా మూడంతస్తుల భారీ భవనం నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ కొంత ప్రాంతం ఉన్నందున సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వడం లేదని అయినప్పటికీ కొంతమంది అధికారులకు లంచాలు ఇచ్చి ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు స్థానికులు మండిపడుతున్నారు. సదరు ప్రాంతంలో సర్కారు స్థల పరిధిని గుర్తించేవరకూ అనుమతులు ఇవ్వరాదని మున్సిపల్ అధికారులకు గతంలోనే కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అయిన అక్రమ నిర్మాణానికి ఎలాంటి అనుమతి లేకున్నా మూడంతస్తుల అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..



ఆఫీసర్లకు జేబులు ఫుల్, అంతా వారి కనుసన్నల్లోనే, కమర్షియల్ గా శంకర్ నగర్ జెప్టో ఆఫీస్ ఏర్పాటు చేసి రెసిడెన్స్ లో కమర్షియల్ తీసుకోకుండానే నడిపిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగుతున్న నిర్మాణం అడ్డూ అదుపూ లేకుండా పోతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమను అడిగే నాథుడే లేదని భావిస్తున్నారో ఏమోగాని అనుమతు ల్లేవని ప్రశ్నించినవారిని బెదిరింపులకు గురిచేస్తు గుండాయిజం చేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇంటి నిర్మాణాలు చేపడితే ఏ చిన్న లోపం జరిగినా మేడిపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోవడం పరిపాటిగా మారింది. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కొంతమంది కమర్షియల్ గా వ్యాపారం చేస్తున్నారు పరిమిషన్ లేనిది రెసిడెన్స్ ప్రూఫ్ తో వ్యాపారాలు మొదలు పెడుతున్నారు పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా సాగుతోంది. ఇంటి అనుమతుల్లేకుండానే అక్రమ అంతస్తులు ఎలా వెలుస్తున్నాయంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారుల నుండి అధికారులకు లక్షల రూపాయలు ముడుపులు ముట్టాయని అందుకే వత్తాసు పలుకుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ కట్టడాలకు అధికారులే సలహాదారులుగా ఉంటున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషనర్ త్రిలేశ్యామ్ రావు, బోడుప్పల్ సర్కిల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలపై దృష్టిసారించి, ప్రభుత్వ ఖజానాకు గండిపడకుండా చూడాలని, అవినీతి కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



### జంట కార్పొరేషన్లలో హవా చలయిస్తున్న చైన్ మెన్లు..

పీర్జాదిగూడ. బోడుప్పల్ చైన్ మెన్ ల కనుసైగల్లో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనిఅక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందిన కాడికి దండుకుంటున్న చైన్ మేన్ లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా ఉద్యోగిని వేధింపుల కేసులో పెగడపల్లి తహసిల్దార్ రవీందర్ అరెస్ట్

**- టౌన్ సి ఐ కరుణాకర్**



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా ఒక కార్యాలయంలో పని చేసే మహిళా ఉద్యోగిని వేధింపులకు గురి చేసిన కేసులో పెగడపల్లి తహసిల్దార్ రవీందర్ ను పోలీసులు అరెస్ట్ చేశారని టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు. ఒక కార్యాలయంలో పనిచేసే ఓ మహిళా ఉద్యోగిని, తహసిల్దార్ లైంగికంగా వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారని, దర్యాప్తు అనంతరం అరెస్టు చేసి కోర్టులో పెట్టామని తెలిపారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పోషించే దేశం

**- ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్‌కు అవమానం**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్‌కు అంతర్జాతీయ వేదికపై మరోసారి పరాభవం ఎదురైంది. పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించే దేశమని మానవ హక్కుల న్యాయవాది హిల్లెల్ న్యూయర్ ఆరోపించారు. హమాస్ నేతలను లక్ష్యంగా చేసుకుని ఖతార్‌లో ఇజ్రాయెల్ చేసిన దాడులపై ఐక్యరాజ్య సమితిలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో భాగంగా మానవ హక్కుల న్యాయవాది, యూఎన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హిల్లెల్ న్యూయర్ మాట్లాడుతూ, ఖతార్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 2012 నుంచి ఖతార్ హమాస్ రాజకీయ కార్యాలయాన్ని నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ దాడులకు పాల్పడిందనే విషయాన్ని ఖండించినందుకు ఐక్యరాజ్య సమితి అధినేత ఆంటోనియో గుటెరస్‌ను హిల్లెల్ తప్పుబట్టారు. 2011లో పాకిస్థాన్‌లో బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుబెట్టినప్పుడు నాటి ఐక్యరాజ్య సమితి అధినేత తగిన న్యాయం జరిగిందని వ్యాఖ్యానించారని గుర్తు చేశారు.

ఈ సమయంలో పాకిస్థాన్ ప్రతినిధి హిల్లెల్ ప్రసంగాన్ని అడ్డుకుని అభ్యంతరం తెలిపారు. బిన్ లాడెన్ గురించి సభలో ప్రస్తావించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ దేశంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. వీటిని తిరస్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఆ తర్వాత హిల్లెల్ మైక్‌ను పునరుద్ధరించి, నాలుగు సెకన్లలో ప్రసంగాన్ని ముగించాలని యూఎన్ హెచ్ఆర్ సీ చైర్మన్ సూచించారు. ఆగ్రహించిన హిల్లెల్, పాకిస్థాన్ కూడా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశమని, ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదులను పోషిస్తోందని చెప్పి తన ప్రసంగాన్ని ముగించారు.

## కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త

**- బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా**




రాంచీ (ప్రశ్న న్యూస్) బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు.

ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588